క్లుప్తంగా

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు



తలంబ్రాలు ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రవర్తి తదితరులు ఉభయ దాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం, అక్షింతలు అందజేశారు.

- శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం సహస్ర నామార్చన ఘనంగా జరిగింది. 1001 నామాలను పఠించి అనంతరం స్వామికి హారతి ఇచ్చారు.

నేత్ర పర్వంగా నృసింహుడి తిరువీధి



స్వామికి తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: అమావాస్యను పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం సాయంత్రం తిరువీధి ఘనంగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అలంకరించి పల్లకీలో అధిష్టంపజేసి సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధి వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, అర్చకులు, పారాయణదారులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

సత్యనారాయణస్వామికి విశేష పూజలు



పూజలందుకున్న సత్యనారాయణస్వామి

పెందుర్తి: స్థానిక సాధుమఠం వద్ద ఉన్న రమా సత్యనారాయణస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణశర్మ, రాజ ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో స్వామివాకి అర్చనలు జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఉగాది సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని ఉపేంద్రశర్మ తెలిపారు.

వైభవంగా నూకాలమ్మ పండగ

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- పెదనాయుడుపాలెంలో అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం బూడి, ఎమ్మెల్యే అదీప్‌రాజ్

కొత్త అమావాస్యను పురస్కరించుకుని పలు గ్రామాల్లో నూకాలమ్మ పండగను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. నూకాలమ్మా.. చల్లగ చూడు అంటూ మొక్కు కున్నారు. పసుపు కుంకుమలు అమ్మవారికి సమర్పించారు. ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.



వేపగుంటలో అన్న సమారాధనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పెందుర్తి: కొత్త అమావాస్య పురస్కరించుకుని నియోజకవర్గంలో నూకాలమ్మతల్లి పండగను సోమవారం ఘనంగా నిర్వహించారు. పెందుర్తిలో కొలువుదీరిన నూకాంబిక అమ్మవారికి ఉదయం నుంచి భక్తులు విశేష పూజలు జరిపారు. పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో అమ్మవారి పండగను వైభవంగా నిర్వహించారు. చింతలగ్రహారం, వేపగుంటలోని నూకాలమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, కార్పొరేటర్ ముమ్మన దేముడు, నాయకులు ఆదిరెడ్డి మురళి, యతిరాజుల నాగేశ్వరరావు, బండి సత్తిబాబు, తామర్ల నర్సింగ్, వినోద్, సూరిశెట్టి సూరిబాబు, రామకృష్ణ, కుమార్, శంకర్, జగదీష్, గొల్లయ్య తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సబ్బవరం: సబ్బవరం శివారు పెదనాయుడుపాలెం గ్రామంలోని నూకాలమ్మ అమ్మవారిని డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరిని గ్రామ పెద్దలతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించి,జ్ఞాపికలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, మాజీ జెడ్పీటీసీ కొటాన రాము,పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బయలపూడి భగవాన్ జయరాం,సర్పంచ్ దెడ్డం రవి కుమార్, సీనియర్ నాయకులు గండి రవి కుమార్, యడ్ల నాయుడు,మండల లక్ష్మణ,దనిమిరెడ్డి శ్రీనివాస్,బైలపూడి దేముడు,సబ్బవరపు నాగభూషణం,సబ్బవరపు బుజ్జి తదితరులు ఉన్నారు.

- గుల్లేపల్లిలో నూకాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బోకం సూర్యకుమారి,రామునాయుడు దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పరవాడ, వెన్నలపాలెం గ్రామాల్లో..

పరవాడ: పరవాడ, వెన్నలపాలెం గ్రామాల్లో నూకాలమ్మ పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పరవాడలో కొలువుదీరిన నూకాంబిక అమ్మవారిని ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మిశ్రీనివాసరావు, సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మాజీ సర్పంచ్ పైల అప్పారావు, ఉప సర్పంచ్ బండారు రామారావు, పైల పోతినాయుడు, గండి ఈశ్వరరావు, సిరపరపు రాజేష్, జి.అయ్యబాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనను సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు ప్రారంభించారు.

- వెన్నలపాలెంలో కొలువుదీరిన నూకాంబిక అమ్మవారిని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి దంపతులు, సర్పంచ్ వెన్నల అప్పారావు, ఎంపీటీసీ వెన్నల అరుణకుమారి, ఉప సర్పంచ్ వెన్నల సన్యాసిరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నసమారాధనలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

పోటెత్తిన భక్తులు

సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు చాకిరేవుకొండలో కొలువైన నూకాంబిక అమ్మవారి పండగ ను వైభవంగా నిర్వహించారు. చాకిరేవు కొండ, అడవివరం, అప్పన్నపాలెం, పద్మావతినగర్, సింహపురి కాలనీ, సింహపురి లేఅవుట్, పాత గోశాల లేఅవుట్,షిప్‌యార్డ్ లేఅవుట్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు అమ్మవారికి పసుపు కుంకుమలు, చీరలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపును అట్టహాసంగా నిర్వహించారు. పలువురు భక్తులు నిప్పులపై నడిచి మొక్కు తీర్చుకున్నారు. సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యుడు గంట్ల శ్రీనుబాబు అమ్మవారిని దర్శించుకున్నారు.

- కొత్త అమావాస్య సందర్భంగా ఎస్సీకాలనీలోని నూకాంబిక అమ్మవారిని అడవివరం, పాత అడవివరం, ఎస్సీకాలనీ, గాంధీనగర్, కుమ్మరిదిబ్బ, చింతచెట్టు తదితర ప్రాంతాల భక్తులు అమ్మవారి దర్శించుకున్నారు.



పరవాడలో అన్నసమారాధనను ప్రారంభిస్తున్న సర్పంచ్ అప్పలనాయుడు



నూకాలమ్మను దర్శించుకుంటున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మీశ్రీనివాసరావు, నాయకులు



నూకాలమ్మ సన్నిధిలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తదితరులు



అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సంక్షేమం..అభివృద్ధికి పట్టం కట్టండి

ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పెందుర్తి: ఐదేళ్లలో విలీన ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని..దాని ఫలితంగానే విలీన ప్రాంతాల్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు క్షేత్రస్థాయిలో చేరాయన్నారు. జీవీఎంసీ 97వ వార్డు టీచర్స్ లేఅవుట్, వెంకటాద్రినగర్‌లో సోమవారం ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పర్యటించారు. నూనతంగా ఎన్నికైన టీచర్స్ లేఅవుట్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం కార్యవర్గ ప్రతినిధులతో కలిసి వెంకటాద్రినగర్‌లో పర్యటించారు. అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, పార్కులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. కొన్ని చోట్ల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఎన్నికల అనంతరం మరోసారి ముఖ్యమంత్రి కానున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రాంతంలో మిగిలిన సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మెంటి మహేష్, సన్ని, అప్పారావు, మహేష్‌బాబు, నూకరాజు, డి.ఎస్ మూర్తి, నారాయణరెడ్డి, సోమునాయుడు, మూర్తి, ప్రసాద్, సత్యనారాయణ, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

భైరవ స్వామి ఆలయంలో పూజలు



భైరవస్వామికి పూజలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు

సింహాచలం: కొత్త అమావాస్య పురస్కరించుకుని భైరవవాకలోని భైరవస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము 4గంటల నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు తరలివచ్చి భైరవ స్వామిని దర్శించుకున్నారు. భక్తులతో ఆలయానికి వెళ్లే రెండు కిలోమీటర్ల మార్గం కిటకిటలాడింది. గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ జి.శ్రీనివాసరావు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

నమో శివరుద్రాయ



ఉమాచంద్రమౌళేశ్వరస్వామి

సింహాచలం: అడవివరం దరి విజినిగిరిపాలెంలోని ఉమాచంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి విశేషంగా అభిషేకాలు, పూజలు జరిగాయి. అడవివరం, విజినిగిరిపాలెం,కృష్ణానగర్ తదితర ప్రాంతా నుంచి భక్తులు తరలివచ్చి పరమేశ్వరుడికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉమాదేవి అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ చేయాలి



ఫార్మాసిటీలో ర్యాలీ చేస్తున్న కార్మికులు

పరవాడ: జేఎస్ ఫార్మాసిటీలో ఆల్కలీ మెటల్స్, ఎక్టోరియా పరిశ్రమల్లో ఆదివారం జరిగిన ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఫార్మాసిటీలో సోమవారం కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. యాజమాన్యాలు భద్రతను గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. భద్రతపై ఆడిట్ అన్ని పరిశ్రమల్లో నిర్వహించాలన్నారు. ప్రమాదాలకు కారణమైన యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని.. గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

నేటి నుంచి లలితాంబిక నవరాత్రి ఉత్సవాలు



రాజరాజేశ్వరీదేవి

సబ్బవరం: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం దేవీపురంలోని సహస్రాక్షి రాజరాజేశ్వరీదేవి ఆరాధన పీఠంలో లలితాంబిక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు పీఠాధిపతి అన్నపూర్ణమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ బడుల్లో సోషల్‌స్టడీస్‌కు ప్రాధాన్యం

విశాఖ విద్య: ప్రభుత్వ బడుల్లో సోషల్ స్టడీస్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని సోషల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ గౌరవాధ్యక్షుడు ఇమంది పైడిరాజు అన్నారు. సోషల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. నగరంలోని జూబ్లీ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడుగా ఇమంది పైడిరాజు (అడవివరం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం), అధ్యక్షుడిగా సింగంపల్లి రామారావు(జీహెచ్‌ఎస్ పెందుర్తి), ప్రధాన కార్యదర్శిగా వి.బాలాజీ ఎంపికయ్యారు. మహిళా ప్రతినిధిగా ఎస్. సంధ్యారాణి (ప్రభుత్వ క్వీన్ మేరీ స్కూల్), గౌరవ సలహాదారుగా ఎస్.కృష్ణారావు, రాష్ట్ర కౌన్సిలర్‌గా టీ. రామారావు, అకడమిక్ సెల్ కన్వీనర్‌గా ఆర్‌వీ.నారాయణను ఎన్నుకున్నారు. అదేవిధంగా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం.పాండవులు, ఆర్థిక కార్యదర్శిగా ఎంవీఆర్ సోమరాజు ఎన్నికయ్యారు. రాష్ట్ర పరిశీలకుడు ఎస్.మహేశ్వరరావు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు శ్రీమతి బనిబాని దేవి, W/o గుగ్గిలపు రమేష్, దొగ్గవానిపాలెం, పెందుర్తి రైల్వేస్టేషను దరి కాపురస్తులు నాకు ఇచ్చిన భోగట్టా ప్రకారము, నా క్లయింటు తేది. 16-03-2024న పెందుర్తి నుండి వైజాగ్ వెళుతుండగా మార్గమధ్యమునందు తమ ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం. 3405/2007గా గల పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు రిజిష్టరును కాబడిన డాక్యుమెంటును పోగొట్టుకునియున్నారు. సదరు డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన ఎడల నా క్లయింటు Mob No: 9701689645 కి తెలుపగలరు. ఇంకను సదరు డాక్యుమెంటును పురస్కరించుకొని ఎట్టి లావాదేవీలు జరిపిన అటువంటి చర్యలు చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కేలం చంద్రశేఖర్, అడ్వకేట్
హిమశేఖర్ డిగ్రీ కాలేజీ వెనుక, లక్ష్మీనారాయణ నగర్, అనకాపల్లి-531001, సెల్: 99593 78278, 73863 35558